
# బ్రతుకు ఫలం

కె.కె. రఘునందన




“మడి దున్నుకుంటే కడుపు నిండుతాదో నేదో నాకు తెల్వదు గాని మనం కొండన్నమ్ముకుంటే కనికరిత్తాదని ఎన్నిసార్లో సెప్పినాను... నా మాట ఇనినారు గారు... మా తాతల కాడ్నుంచి ఈ కొండమీద కాయపండు ఏరుకుని బతికినా... మీరూ నా మాట నమ్మండి... కొంతలో కొంతయినా బతుక్కిదారి దొరుకుద్ది...'' నీరసంతో గొంతు డగ్గుత్తికపడింది రాజన్నకు.

‘‘కొండ కోనల్ని నమ్ముకున్న మీరదృష్టవంతులు... ఆ రోజులు సత్తెగాలానివి.. ఈయాలంతా మాయదారిది... అయినకాడికి ఎవరికేదందితే అతే అనుబగిత్తారు...'' కాసయ్య గడ్డిని గోనెలోకి కూరుతూ అన్నాడు.

‘‘అయితే మాత్రం అయ్యమాట మీరటమేనా... ఆడి మాటసాయం సెందమామల్లే సల్లనైనది...'' అని ప్రోత్సహించింది వరమ్మ.

కాసయ్య ఆలోచనలో పడ్డాడు. తరతరాలుగా వీరందరికీ కొండే అండగా నిలుస్తున్నది.

కొండమీద కాసినవన్నింటినీ పట్నమెళ్లి అమ్మకాలు సేయాల!




బండిమీద ప్రయాణం. ఎడ్లు, బండి రాజన్న సొంతానికి ఉండేవి. ఒంటి గట్టిదనం పోయినాక పట్నం పోక గిట్టలేదు రాజన్నకు.

ఒకప్పుడు రాజన్నతోపాటుగా కొండమీదున్న మరికొందరు కూడా బయలుదేరేవారు. వారు సైతం బళ్లు పూనేవారు. ఓ పగలు-రాత్రి మజిలీలు చేసుకుంటూ ప్రయాణం సాగించేవారు. శక్తి, సరదా రెండూ సమ ఉజ్జీలుగా ఉండేవి.

పట్నం బాబులు అనుగ్రహిస్తే వేయి రూపాయిల దాకా మిగిలేవి. ఎప్పుడో కాని తగిలేది కాదు.

తిరిగింత కాలానికి పొద్దువాటారుతున్న తన జీవితంలో గత వైభవాన్ని తన తరువాత తరం కూడా అనుభవిస్తే చూడాలన్న ఆకాంక్ష రాజన్నలో పుష్కలంగా పొడసూపింది.

అందుకే కూతురు వరమ్మకి, అల్లుడు కాసయ్యకి ఆ మాట ధైర్యంగా చెప్పగలిగాడు రాజన్న. కొండమీద గంపెడంతాశ అతగాడికి. కొండకోనలన్నా, పశుపక్ష్యాదులన్నా మిక్కుటమైన మక్కువ. వాటి మీద ప్రేమతోనే చెబుతాడేమాటయినా.

''అయ్యసెప్పినట్టు సేద్దామన్నీకు మనసైతే సెప్పు. యాదన్నగారి కుటుమానం ఈ యేలకి అయిద్దినాల క్రితవేఁ సితాపలాల్తో పట్నం బయలెల్నారు. మనవూఁ ఎల్దావంటే సూడు...'' అన్నది వరమ్మ భర్త కాసయ్యతో.

కాసయ్య ''ఊఁ'' కొట్టాడు.

సీతాఫలాల కిది అనువైన కాలం. పచ్చపచ్చగా గుడ్లగూబల్లాంటి అంతింత కళ్లతోటి తెంపుకోమన్నట్లు చూస్తాయి.

కాసయ్య తల్లిదండ్రులు పోయినాక మేనమామ రాజన్నే అన్నీ అయినాడు. చిన్నతనంలో గోచీ కట్టడం కాడ్నించి చెలకదున్నటందాకా అన్నీ మప్పింది అతడే.

రాజన్న చెప్పిన ప్రకారం కాసయ్య కొండని పలకరించాలని వెళ్లాడు. పచ్చగా మెరుస్తుంది.

నిగనిగలాడే సీతాఫలాలు.. కళ్లు బాగా విడి చెట్టుకే పండేలాగ, మిసమిసలాడే వన్నెలతో నిగారింపుగా... పదహారేళ్ల పడుచుపిల్ల పొంకాల్లా బింకంగా ఉన్నాయి.

''ఏందిరా కాసిగా... ఈడ తిర్గతున్నావు... దారిమల్లినావా ఏంది?'' అడిగాడు సింగిగాడు.

''ఏం లేదురా ఈ పల్లోట్టుకెల్లి పట్నంల అమ్ముదామని సూత్రుండా''

''ఈ పండ్లా?''

''ఆఁ! ఈ పండ్లే!''

''ఈ పళ్లారికినే వచ్చేవా ఏంటి?'' నవ్వాడు సింగిగాడు.

''కాకుంటే ఈ కొండమీద మీద బతికినోల్లం మనవి కాక మరెవురివి''

''అని ఎత్తుకుపోదామని సూత్తున్నావా ఏంది? దీనికి సొమ్ము కట్టాల'' సింగిగాడు ఆంక్ష విధించటంతో కాసయ్య మొహం వెలవెలబోయింది.

ఒకనాడు చెట్లకు కాసిన పళ్లన్నీ తమవే అయ్యేవి. కాని ఇప్పుడు....?!

ఈడనున్న సెట్టు పుట్టలన్నీ గవర్మెంటోల్లవి. ఆల్లు ఏలమేత్తే దొర పాడ్నాడు...'' అన్నాడు సింగిగాడు.

సింగిగాడు దొరపెట్టిన కాపలా మనిషి.

అడవి తల్లిని వేలం పాడారు.

''కావలిస్తే సీతన్ననడుగు... పో...''

కాళ్లీడ్చుకుంటూ సీతన్న దగ్గరకు వెళ్లాడు కాసయ్య. పేలవంగా నవ్విన సీతన్న.. ''ఔన్నిజమేఁ! నేనూ కొంతముట్ట సెప్పి తెంపుకున్నా... ఈ యాపారంలో బోల్డు సిక్కులు...'' అని తిరకాసులన్నీ చెప్పాడు.

''అయితే మనకు మిగిలింది....'' నివ్వెరపోతూ అడిగాడు కాసయ్య.

''అదెవురికెర్క... బస్తీ ఎల్లాల... అమ్మాల... ఎవురి అదృట్టం ఎట్టా ఉంటదో తెల్వదు మరి...'' అన్నాడు సీతన్న.

మొహం మాగ బెట్టుకుని వచ్చిన కాసయ్యను చూసి రాజన్న దిగ్భ్రమ చెందాడు.

''ఏందీ అడవి తల్లిని అమ్మకానికెట్టినారా....? ఎంతగాతకం''

''ఆల్లకి పైసలు కట్టి, బండి బాడుగ యిచ్చి... బస్తీ తోల్కపోతే... ఏం లాబమని...'' వెళ్లేందుకు ఇచ్ఛగించని తనం కాసయ్యలో బయటపడింది.

''అపసారం మాట్లాడకు... సీతన్నలాటోల్లే యాపారం నమ్మినారు. అడవిన్నమ్మిన మనం ఒగ్గేడవేటి?'' దెబ్బలాడాడు రాజన్న.

''ఉన్న మడిసెక్క మీదనే అప్పుసెయ్యాల... ఎట్టామావాఁ!''

''అన్సెప్పి... నీ పెల్లాన్ని కట్టబెడ్తావా!! ఈ ముసలోన్ని వూర్కనే సంపేత్తాలే!'' రాజన్న చివరిమాటకు కదిలిపోయాడు కాసయ్య.

ఈ కుటుంబం మొత్తం తన రెక్కల కష్టం మీదనే ఆధారపడింది. తను నీరుగారిపోతే వీళ్ల బ్రతుకులు బలైపోతాయి. ఆ భావం కలిగిన మరుక్షణం పొరుగూరు వెళ్లి పచారీ షావుకారు దగ్గరకెళ్లి అప్పు సంపాదించాడు.

బాడుగకి బండి బెత్తాయించాడు. సింగిగాడి చేతిలో పైకముంచాడు. పలకమారిన సీతాఫలాలు ఏరించి బండిలో వేయించాడు. రాజన్న దగ్గర ఎవరుండాలని తర్జన భర్జన పడ్డారు.

కాని తనూ బయలుదేరుతానన్నాడు రాజన్న.

''ఈ బండిని తైనాతూ ఎవరో ఒకరు కనిపెట్టుకుని వుండాల... అందుకనే మా సెల్లెలు సీతను పిల్సుకురావాల...'' వరమ్మ భర్తను అడిగింది.

సరేనన్నాడు కాసయ్య.

బండివెళుతూ... వెళుతూ సీతవున్న సిరిపురంలో ఆగింది. సీతమొగుడ్ని ఒప్పించింది వరాలు. పాతసంచిలో రెండు జతల కుక్కుకుని వున్న పళంగా బయలుదేరింది సీత.

సాయంసంధ్యలో ధూళి... సినిమాలో బృందనృత్యం... స్పెషల్ ఎఫెక్ట్ కోసం జల్లుతున్న రెడ్ పౌడర్‌లాగుంది. ఎందుకనో ఈసారి రాజన్న చాలా ఆశ కూడ గట్టుకున్నాడు. ఈ పళ్లన్నీ అమ్మితే ఎంతో కొంత ముడ్తుంది. దాంతో కొంత కాలక్షేపం చేయవచ్చు.

ఒక్కసారి బండి తొట్రుపడ్డది పెద్ద శబ్దం చేస్తూ.

''మెరక నాగుంది. కూసింత సెయ్యేసి సెక్రం మెడ్డండి'' బండి తోలుతున్న కాసయ్య కేకేసాడు.

సీత, వరమ్మ కూడా చెయ్యేవేసి మెడ్డారు.

ఏదో పెద్ద రాయి మీంచి చక్రం ఎక్కింది. గండం గట్టెక్కినట్లే... ఇంకా ఈ గతుకుల దారి ఎంత వరకో తెలియటం లేదు. క్రమేపి చీకటి విస్తరిస్తూంది.

''మీరెంత సేపని నడుత్తారు. బండెక్కండి'' అన్నాడు రాజన్న.

పొడకలో కూచుంటే రాపిడికి పళ్లు కుళ్లిపోతాయన్న భయంతో ఎక్కలేదు సీత, వరమ్మలు.

మర్రెండు మైళ్లు దాటాక ఒక వాగు దాటేందుకు చప్టావచ్చింది. ఓ బండి ఎదురుపడితే మరో బండికి తోవలేనంత కుదింపుగా ఉంది. అందుకనే

కాసయ్య దిగి ఎదురెల్లాడు.

అంతలోనే ఒకడు కర్రతో ఎదురొచ్చి వివరాలడిగాడు. వివరంగా చెప్పాడు కాసయ్య. బిల్లు కడితేనే చప్టామీంచి రానిస్తానన్నాడు.

కాసయ్య దమాయించటానికి ధైర్యం లేక వెనక్కి మళ్లి రాజన్నతో విషయం చెప్పాడు.

''మాయదారి కాలం... ఆల్తో మనకి వోదనేల... కట్టిప్పించు'' అని తన రొంటెన దోపిన యాభై నోటు ఇచ్చాడు రాజన్న.

''అసలే అప్పు జేసుకొచ్చినాం... మా దారి కర్సులకుండాల సామీ...'' అని బతిమిలాడాడు కాసయ్య.

చీదరించుకుంటూనే పుచ్చుకున్నాడు బుడ్డి దీపం దగ్గర కూచున్న ఓ మనిషి.

చప్టా దాటింది బండి. మరి కొంత దూరం సాగాక ఎద్దులు కదలనని మొరాయించాయి.

''కూసింత మేత పడితేగాని నాబంనేదు'' అన్నాడు కాసయ్య.

ప్రకృతి ప్రసవించిన ఉదయం పాపాయి ప్రపంచం పైకి ప్రాకటానికి ప్రయత్నిస్తోంది.

ఆ సరికి కొండ ప్రాంతం దాటారు. ఈ హైవే మీద పగలంతా ప్రయాణిస్తే తప్ప నగరం మొహం కనిపించదు.

అదేపనిగా మంచుకురవటం వల్ల రాజన్నకు జ్వరం తగిలి, ఒళ్లు సలపరం పెడుతున్నది.

కాలకృత్యాలు తీర్చుకున్నారు. అక్కడే ఎడ్లకు నాళ్లు వేసే వాళ్లు వచ్చి, ఇంత దూరం ప్రయాణించాక నాళ్లు వేయించటం తప్పదన్నారు.

బాగా బేరం చేస్తే అరవైకి ఒప్పుకున్నాక ఎడ్లకు నాళ్లు వేయించారు. దాంతో ఎద్దుల నడకలో చలాకీతనం వచ్చింది.

బస్తీ దగ్గర పడ్డాక చిన్న చిన్న దుకాణాలు కనిపించాయి. ఒకచోట బండాపారు. సామాన్లు కొని వంట పెట్టారు. అందరికీ మహ ఆకలిగా ఉన్నది.

కాచిన గంజిని కూడా వదలకుండా ఆబగా తాగారు. కాస్సేపు కునుకు తీసాక తిరిగి ప్రయాణం చేద్దామనుకున్నారు.

రోడ్డు పక్కనున్న పొలంలో మేనువాల్చబోయేసరికి ''ఎవురది'' అన్న కేక వినిపించింది. కాసయ్యలేచి వెళ్లాడు. వరమ్మ బిక్కటిల్లిపోయింది.

''ఎవురది? బండి మీదేనా?... ఏమొచ్చినారు....?'' బండిచక్రం మీద కర్ర టకటకలాడిస్తూ అడిగాడు. ఎర్రలాల్చీవాడు.

విషయం చెప్పాడు కాసయ్య.

''పళ్లబండి లోనికి ఎల్లాలంటే సిటీ టాక్స్ కట్టాల తెల్సిందా? బండికి యాభై....'' కటువుగా చెప్పాడు.

'' ఏటి బాబూ! మాలాటి కొండోల్ల మీద కనికరం నేదా!'' వరమ్మ దీనంగా చూసింది.

రాజన్న కల్పించుకుని బతిమిలాడాడు.

నలభైకి ఒప్పుకున్నాడు. నాలుగు పదినోట్లు వాడిచేతిలో పెట్టాడు.

వెనకాలే వెళ్లి– ''సీటీ ఏది బాబూ!'' అడిగాడు కాసయ్య.

''సీటీలా? గాడిద గుడ్డు కాదూ...!'' అని వికటంగా నవ్వి వెళ్లిపోయాడు వాడు.

''అడిగిన ప్రతీవోడికి జడిసి యిత్తావుంటే మనకేటి మిగులుద్ది ఈడెవడో మాయగాని మాదిరున్నాడు'' సీత కసిగా మెటికలు విరిచింది.

శీతాకాలం వల్ల తొందరగా పొద్దువాటారింది. ఎవరయినా పళ్లు కాజేస్తారేమోనని చెప్పి కాసయ్య మాత్రం కునికిపాట్లు పడలేదు.

మరల వేకువ తొంగి చూసే వేళకి బండి బయలుదేరింది. ఆకాశం మసాబుగా ఉన్నది. చలిబాగా పీడిస్తోంది. నగరం మధ్యలోకి వచ్చేసారు. జనజీవన స్రవంతికి సామీప్యంగా వాళ్లు .... వాహనాలు ఒకటొకటే రొదపెడుతూ పోసాగాయి. ఒక వారగా బండి ఆపారు. దగ్గర్లో చెట్టు చూసి ఎద్దుల్ని కట్టాడు కాసయ్య. ఎండు గడ్డి వేసాడు.

నగరవాసులు బండి వంక చిత్రంగా చూడసాగారు. బోరింగు నుండి నీరు తేవటానికి వరమ్మ వెళ్లింది. చెట్టుకి ఊయలకట్టే ప్రయత్నంలో పడింది సీత. రాజన్న ఓ వార ముడుచుకుని మూడంకె వేసాడు.

''ఎవరీడ బండెట్టింది...?'' నల్ల తుమ్మమొద్దు లాంటి వాడొకడు వచ్చి దబాయించాడు.

బెదురు కళ్లతో చూసాడు రాజన్న దిగ్గున లేచి....

''ఎవుర్నాయనా... అడిగేదేమయినా వున్నదా లేదా? నీ బాబుగోరి జాగా అనుకుంటివా? ముందీడ్నుంచి తియ్! గదమాయించాడు.

కాసయ్య వచ్చి అతడిని పోలీసుగా పోల్చాడు.

''ఏదో ఈ బస్తీల పళ్లమ్ముకుందామని వొచ్చినం దొర... దీన్ల మాగిట్టేదే ముండదు. వూర్ల పన్లు లేకుండబోయే... అందుకని...''

''మరి మా పెర్మిసన్ లేకుండా బండెట్లా ఎట్టినావు....'' గట్టిగా అడిగాడు పోలీసు.

''లేద్దొరా... తవర్నింకా....'' రాజన్న కల్పించుకోబోయాడు.


''ఊం! మల్ల మాటాడక... తియ్యి....'' బుర్ర ఎగరేసి 'మామూలు' ధోరణిలో మాట్లాడాడు. వందన్నట్టుగా సైగ చేసాడు పోలీసు.

''వందా! అంది మాకు లచ్చతో సమానవిప్పుడు....'' విచారంగా అన్నాడు కాసయ్య.

''వంద నీకాడ లేకుంటే నీ బండిలో నున్న పళ్లియ్యి. ఈ సంచీల ఏసెయ్యాలి....''అని సంచి చేతిలో కుక్కాడు.

పలకమారిన తాజా సీతాఫలాలు పదింటిని సంచిలో వేసాడు కాసయ్య.

''థూ నీ యవ్వ... ముష్టోడినను కుంటివా... ఏంది... వందకాయలు ఏస్తివాలేదా...'' ఒత్తిడి చేసాడు కోపంగా చూస్తూ.



## ప్రీతి అవస్థలు

**తె**లుగులో ఒకటి అరా సినిమాల్లో కనిపించిన ప్రీతి జాంగియానికి ఈమధ్య పూర్తిగా వేషాల్లేవు. దాంతో నేను ఎక్స్‌పోజింగ్‌కి రెడీ అని ఒకటే ప్రకటనలిచ్చేస్తోంది. ఉన్నట్టుండి ఈ ఫోజులేంటి అని అడిగితే ఇండస్ట్రీలో అందరూ చేస్తున్న పనేగా అంటోంది. ఇంతకీ విషయమేమిటంటే కాస్త పేరొచ్చేసరికి ప్రీతి బాగా లావయ్యింది. ప్రమాదం గుర్తించి ఎక్సర్‌సైజులు అవీ చేసి ఒళ్లు తగ్గించింది. కాని నిర్మాతలు మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకసారి లావయ్యి మళ్లీ తగ్గి స్క్రీన్‌పై వెలిగినవాళ్లు ఒక్కరైనా వున్నారా? లేనేలేరు. కళ్లముందు చూస్తున్నాంగా ఆర్తీ అగర్వాల్‌ని?

ఒకరైతు దగ్గరకి జంతుసంఘం వాళ్లు వచ్చారు. ఆ రైతు పెంచుతున్న ఆవుల్ని చూసి "ఏం దాణా పెడుతున్నావయ్యా వీటికి?'' అని అడిగారు.

అయ్యా ఆవులకి ఏం పెడతారయ్యా, గడ్డీ, గాదం కుడితీ, ఇలా ఏది దొరికితే అది'' అన్నాడు రైతు.


వెంటే సంఘం వాళ్లు రైతు చెంప ఛెళ్లుమనిపించారు.

"నువ్వు పశువ్వా, మనిషివా? నోరులేని ఆవులకి ఇష్టమొచ్చిన తిండి పెడతావా? ఇకమీదట ప్రతిరోజూ అరటిపళ్ల, ఆపిల్స్ పెట్టు... లేకపోతే మేము మళ్లా రావాల్సి వుంటుంది'' అని హెచ్చరించి వెళ్లిపోయారు.

కొద్దిరోజులకి మానవ సంఘం వాళ్లు రైతు దగ్గరకి వచ్చి ఆవుల తిండి గురించి అడిగారు. రైతు గర్వంగా ఆపిల్స్, అరటిపళ్ల గురించి చెప్పాడవు. వెంటనే రైతు చెంప పగిలిపోయింది.

"ఒకవైపు మనుషులకే తిండిలేక చస్తుంటే, నువ్వు ఆవులకి ఆపిల్స్ పెడతావా? ఇకమీదట మీ ఆవు ఆపిల్ తిన్నట్టు తెలిసిందో .... '' అనేసి వెళ్లిపోయారు.

కొద్దిరోజుల తర్వాత ''జంతువుల గడ్డీ గాదం – ఒక తులనాత్మక పరిశీలన'' అనే అంశంపై రిసెర్చి చేసే కుర్రాడు రైతు దగ్గర కొచ్చాడు. ఆవుల తిండి గురించి అడిగాడు.



రైతు వెంటనే తన రెండు చెంపలకు చేతులు అడ్డం పెట్టుకుని "నేను వాటికి తిండే పెట్టనండీ, రోజూ ఉదయాన్నే ఓ ఐదు రూపాయలిస్తాను అవి కొట్టుకెళ్లి దాంతో ఇష్టమొచ్చింది కొనుక్కు తింటాయి'' అని చెప్పాడు.

వందంటే మాటలా! అమ్మితే చాలా సొమ్ము....

బతమాలి... మాలి... పాతిక కాయలతో సరిపుచ్చాడు. అయినా అసహనంగానే పోలీసు కదిలాడు.

రాజన్న నెత్తి పట్టుకున్నాడు. రాగానే ఎవరి బోణీ లేక ఎక్స్పెన్ బేరం... థూ! మాయదారి మనుషులు....

ఆ రోజుల్లో పళ్లు తెచ్చిన సాయంత్రానికే అమ్మకాలు సరి... ఇటువంటి ధాష్టీకాలు ఎరుగరు....

ఇది చూసిన వరమ్మ, సీత చాలా బాధపడ్డారు.

సీతాఫలాలు మెల్లగా తీసి... రోడ్డు మీద పరచిన గోనెపై పెట్టాడు కాసయ్య. దాని ముందర రాజన్న బైఠాయించాడు. వరమ్మ, సీత ఉదయం వంట ప్రయత్నంలో పడ్డారు.

అంతలోనే ఉరమని పిడుగులా ఓ పొడుగాటి వ్యక్తి వచ్చి తిష్టవేసాడు.

"ఏందీ ఎద్దు పేడకుప్పలు... మీరెవుర్నడిగి ఈడ బండిప్పిరి... ముందు ఆసీలు కట్టారా లేదా... రసీదేదీ?'' అని పేచీకి దిగబోయాడు.

మొదటి నుండి ఈ క్షణం దాకా పడ్డ కష్టాలు ఏకరువు పెట్టాడు కాసయ్య.

"ఛఫ్! మరో మాట్నేదు... సెనంలో పైసలు కక్కాల్సిందే....'' ఎర్రగా చూస్తూ అన్నాడు వాడు.

ఉన్నకాడికి డబ్బులిచ్చి వాడిని శాంతింప చేసాడు కాసయ్య... ఆకుపచ్చ చీటీ ఒకటి చేతిలో పెట్టి కదిలాడు వాడు.

నెత్తిమీద చేతులు వేసుకున్నాడు కాసయ్య.

వరమ్మ మొహం పాలిపోయింది. వారందరి బాధ ప్రత్యక్షంగా చూడలేకపోతోంది సీత. గోనె మీద పేర్చిన సీతాఫలాలు ధైన్యాన్ని నింపుకున్నట్లుగా కనిపిస్తున్నాయి.

వాతావరణం చూస్తే ఎండపొడకు మారలేదు. మసాబులేకుంటే సూర్యుడు నడినెత్తికి వచ్చేవాడు.

బండిదగ్గర కొచ్చిన కుర్రాళ్లు అందమైన సీత వంక చూస్తే ఆమాట ఈ మాట కలపటానికి ప్రయత్నిస్తూ అక్కడే తచ్చాడసాగారు. అది గమనించిన వరమ్మ సీతను ఏదో పని మీద పంపే నెపంతో రాజన్న దగ్గర కూర్చోబెట్టింది.

కాని, కుర్రాళ్లు చెట్టు మొదట్లో బైఠాయించి సిగరెట్లు ఊదుకుంటూ కబుర్లలో పడ్డారు. వరమ్మ పిల్లిమీద, ఎలుకమీద పెట్టి మెటికలు విరుస్తోంది.

ఆ సమయంలో ఓ కారు బండి దగ్గరకొచ్చి ఆగింది. అందులోంచి ఓ భారీకాయం దిగింది. అతడిని చూడ్డంతోటే చెట్టుక్రిందున్న కుర్రాళ్లు తుర్రుమన్నారు.

ఆ విగ్రహం పేరు కేశోరామ్... అతని దృష్టి బండి దగ్గరున్న కుటుంబం మీద పడింది. అతన్ని చూసి కాసయ్య, వరమ్మ గబాలున నిల్చున్నారు. భయంతో వణికారు.

"మీరు పరేసాన్ అయ్యేపనిలేదు. మీ బాధలు చూసే వచ్చాను. పల్లమ్ముకుందామని వచ్చిన మీపై ఎవురైన జబర్దస్తీ సేస్తున్నారా! కళ్లజోడు తీసి చూసాడు కేశోరామ్.

"ఔన్దొరా!'' అన్నాడు రాజన్న.

"రామ్ రామ్! మీరింత గలీజుల దుకాన మెట్టిన్రా. నీరసపానాల్లాగున్నారు... తానాలయినా సేసినారా...''

"మాకేం తానాల్దొరా... తెచ్చిన పల్లు అమ్ముక పోతే సాలని సూత్తున్నాం...'' అన్నాడు కాసయ్య.

"మీకేమైనా కావలిత్తే నా దగ్గరకు రండి... అద్గో ఆడనే మా ఇల్లు'' అని కారెక్కాడు కేశోరామ్.

అతనలా వెళ్లిన నిముషానికల్లా సన్నగా వాన మొదలైంది. క్షణాల్లో వాన జోరు రెట్టింపయింది. కొద్దిసేపు బండిక్రింద నక్కారు. రాజన్న గోనెలోకి పళ్లన్నీ ఎత్తాడు. కాసయ్య వరమ్మ సాయం పట్టారు. అందరికీ అయోమయంగా వుంది.

అప్పుడే గొడుగులో వచ్చిన వ్యక్తి కేశోరామ్ అని పోల్చి తెల్లబోయారు.

ఆకాశం మెరుస్తూంది. ఎక్కడో పడ్డ పిడుగులు చెవులను చిల్లులు చేస్తున్నాయి.

"మీరీ వర్సంల ఎట్లుంటారు. ఈ పళ్లమాట దేవుడెరుగు... మీ పానాలు పోకుంటే అదే పదివేలు... మా సెడ్డుకి రండి... '' అని పిలిచాడు కేశోరామ్.

వారి మీద ప్రతీకారం తీర్చుకుంటున్నట్లుగా కురుస్తోంది వాన. చలికి ఒకటే వణకసాగాయి బక్కప్రాణాలు.

కేశోరామ్ దేవుడు రూపంలో ప్రత్యక్షమైనట్లుగా భావించారంతా...

బండికి ఎడ్లను కట్టి కేశోరామ్ షెడ్డులోకి తరలించాడు కాసయ్య.

నిజానికి ఇతడే తమకి ఆశ్రయం ఇవ్వకపోతే ... ఈ జడివానలో ఆ రోడ్డు మీదనే తమ ప్రాణాలు కడంటిపోయేవి.

"మీ నాయనకు రగ్గు కప్పండి... ఇద్గో... తలలు తుడుసుకోండి... పాపం! ఆడకూతుళ్లు బట్టలు మార్చుకోడాన్కి లోనికి రండి... ''

కేశోరామ్ మాటలు వాన హోరులో కలిసిపోతున్నాయి.

"అయ్యా! జాగరత...'' చెప్పి లోనికి నడిచారు వరమ్మ, సీత. భయంగానే ఉంది వారికి.

వాళ్లు వెళ్లాక బండి క్రింద దూరి గోనెలో గడ్డి

క్రిందపరచి మీద గోనె కప్పుకున్నాడు. రాజన్న... కాసయ్య కూడా ఓ వైపు నడుం వాల్చి వణక సాగాడు...

ప్రయాణంలో ఒళ్లు పీక్కుపోవటం వల్ల కాసయ్య రాజన్నలిద్దరూ నిద్రలో కూరుకు పోయారు.

ఎవరో కుదిపినట్లయింది. లేచి చూసాడు కాసయ్య. వరమ్మ ''మావా! మన ... మన... సీతను...'' వెక్కి వెక్కి ఏడుస్తూ చెప్పింది.

''ఏటైనాదే....?'' ఆదుర్దా గొంతంతా పులుముకుంది.

''తల్దాసుకుందికి సోటిచ్చిన బుగతే జబర్దస్తీ సేసి సీతను...'' మరల బావురుమన్నది వరమ్మ.

రక్తనాళాలు చిట్లిపోతాయేమో నన్నంతగా ఆగ్రహం పెల్లుబికింది కాసయ్యలో... ఒక్కసారిగా లేచి సుడిగాలిలా లోనికి వెళ్లబోయాడు. అంతలోనే తలుపు నెట్టుకుని చిరిగిన గుడ్డల్తో ఎదురుపడింది సీత.

అతి చూసిన కాసయ్య విరుచుకుపడ్డ ఉప్పెనలా....

''ఓర్నాకొడకా....'' కేక....

రాజన్న దిగ్గున లేచాడు. వరమ్మ చెవిలో ఊదింది. కళ్లు ఎరుపుబారాయి రాజన్నకు.

లోనికి ఎంత వేగంగా దూసుకెళ్లాడో అంత వేగంగా వెనక్కి తగ్గాడు కాసయ్య.

కారణం కేశోరామ్ చేతిలో వేటకత్తి....!!

''ఏందిరా కొండ నా కొడ్కా... ఆ పిచ్చి కేకలేంది... నీ కూరకన్ జాగ యిచ్చి నానా ఏంది...? నీక్కావలసిన దిచ్చినా... నాక్కావలసింది నే తీస్కు న్నా... దీన్కెందుకంత పెడ బొబ్బలు...'' కత్తితో బెదరగొడుతూ అన్నాడు కేశోరామ్.

''ఒరే నీలాటి రాచ్చసుడ్ని....'' ఆవేశంలో మరింత ముందుకు కదలబోయాడు కాసయ్య.

''నీ కిట్లా కాదు... ఫోన్ కొడితే పోలీసులొత్తారు... మిమ్మల్ని పట్టుకెల్తారు...'' అని లోనికి వెళ్లాడు కేశోరామ్.

ఆ గొడవకు చుట్టుపక్కల జనం చేరారు.

''సూడండ్రి... ఈ కొండనాకొడుకులు ఎట్ల సేసింద్రో... ఒర్సమని కనికరించి సోటిత్తే నా ఇంటికే కన్న మేయబోయారు. పళ్లమ్ముకుందికి వొచ్చినామంటే నమ్మినా... కాని నా కొంపకే ఎసరుపెడితిరి... ఈల్లని టేషనుకి అప్పగించాల...'' బయటకొచ్చిన కేశోరామ్ అందరికీ చెప్పాడు.

సీత ఏడుపునాపి నిశ్చేష్టురాలయింది. రాజన్న, కాసయ్య మాటలు ఎవరూ పట్టించుకోవటం లేదు. వరమ్మ కళ్లంట ధారాపాతంగా నీళ్లు.

''తన్నండి... బొల్లి ఏడుపులూ వీళ్లూను... ఈల్లని చూత్తే దొంగల మాదిరిగుండారు'' అందరూ తిట్టేవాళ్లే.

''మా కేశన్న యింట్లో చోరీ చేయటాన్కి మీకెన్ని గుండెలు....'' కేశోరామ్ పరపతికి సాక్ష్యంగా శృతికలిపిన జనం.

మరో అరగంటలో పోలీసు జీపు ఆగింది. వడివడిగా వచ్చి కేశోరామ్ పిర్యాదు మేర రాజన్న కుటుంబమంతటినీ జీపు ఎక్కించారు.

వారేం చెబుతున్నా వినని చెవిటివారిలా ప్రవర్తించారు పోలీసులు.

''దొంగనా కండేలు... ఏడనుండి కొట్టుకొచ్చిన్రో ఈ పల్లు...'' పోలీసులు వారిని అదిలించారు.

కేశోరామ్ మీసం మీద చేయివేసి గర్వంగా నవ్వుకున్నాడు.

''ఇనండి ఈ బండిపాడకలో పళ్లున్నాయి... మీరంతా తీస్కపోండి...'' అన్నాడు కేశోరామ్.

అక్కడి జనం. ఒక్కసారిగా షెడ్డులో బండిమీద పడ్డారు. అందినన్ని అందుకున్నారు. పాడకలో పండ్లన్నీ చిందరవందరై నేల జారాయి. ఆ తొక్కిసలాటలో పిసుక్కుపోయాయి. మరికొన్ని కాయలు రోడ్డుమీదకు పరుగులెత్తి వాహనాల క్రిందపడి నుజ్జయ్యాయి.

ఇది జరిగిన మరునాటి పేపర్లో-

'కొత్త తరహా దొంగలు' శీర్షికన వార్త.

'రాజధానిలో సీతాఫలాలు అమ్ముకునే పేరుతో వచ్చిన కొందరు గిరిజనులకు వానలో చిక్కు కున్నారని జాలిపడి ఆశ్రయం కల్పించిన కేశోరామ్ అనే అతనింటిలోకే జొరబడి దొంగతనానికి పూనుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. అయితే వారిని తెలివిగా పట్టుకుని పోలీసులకు అప్పగించాడు కేశోరామ్. దోషులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసారు. ఈ సంఘటన దృష్టిలో వుంచుకుని అపరిచితులకు ఆశ్రయం ఇచ్చేటపుడు అప్రమత్తంగా ఉండవలసిందిగా ప్రజలను నగర పోలీసు కమిషనర్ హెచ్చరించారు.

పై వార్తను చదువుతున్న కేశోరామ్ ఎదురుగా పళ్లెంలో మగ్గిన సీతాఫలాలు కనులకింపుగా ఊరిస్తున్నాయి.

## చేతులు కాలాక.....

దియామీర్జాకి అందానికేం కొదువ లేకపోయినా దానికి తీసిపోని అహంకారం వుండడం వల్ల కాలం కలిసిరావడం లేదు. వాస్తవానికి 'మర్డర్' సినిమాలో మొదట దియాకే అవకాశమొచ్చింది. కానీ చేతులారా కాలదన్నుకుంది. ఆ వేషం మల్లిక వేసింది. ఆమె జాత కమే మారిపోయింది. అన్యా యంగా తనని బలిచేశారని దియా ఇప్పుడు బాధపడుతోంది. ''చేతులు కాలాక...'' అన్న సామెతలా వుంది.

